T MEDIA

తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

2026 అక్టోబర్ 1 గురువారం

epaper.tmedia.net.in | tmedia.net.in  T MEDIA (Telugu Digital)

ప్రజల గొంతుక... ప్రజల కోసం!


# నిరుద్యోగ యువతకు గుడ్‌న్యూస్..




## 'రాజీవ్ యువ వికాస్' పథకం నవంబర్‌లో ప్రారంభం

- ఇప్పటికే వచ్చిన దరఖాస్తులపై పారదర్శకంగా పరిశీలన
- అర్హులైన వారిని ఎంపికకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు
- యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లక్ష్యం
- బీసీ సంక్షేమ పథకాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష

### 1.3 లక్షల విద్యార్థులకు రూ.450 కోట్లు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ వర్గాలకు చెందిన 1.3 లక్షల మంది విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో ట్యూషన్ ఫీజులు, స్కాలర్‌షిప్‌ల కింద రూ.450 కోట్లు జమ

### 40 వేల మందికి 'కాటమయ్య రక్షణ కవచాలు'

50 వేల మందికి మంజూరు చేయగా, ఇప్పటికే 40 వేల మందికి పంపిణీ. మిగిలిన 10 వేల మందికి త్వరలో కిట్లు. మొత్తం ఖర్చు రూ.60 కోట్లు

### బీసీ గురుకులాలకు శాశ్వత భవనాలు

పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేస్తాం. గురుకులాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తాం.

### విదేశీ విద్య దరఖాస్తు గడువు పొడిగింపు

బీసీ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ పథకం దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగింపు. ఈ ఏడాది 180 మంది లబ్ధిదారులకు రూ.18.40 కోట్లు విడుదల.

### ఆత్మగౌరవ భవనాలకు నిధులు

బీసీ వర్గాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను త్వరలో విడుదల చేస్తాం.

> "అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలి. - భట్టి విక్రమార్క, ఉప ముఖ్యమంత్రి

# చేతులు, ఒక కాలు లేకపోయినా.. ఆత్మవిశ్వాసమే ఆయుధంగా..

## 92% మార్కులతో స్కూల్ టాప్!

### ఛత్తీస్‌గఢ్‌కు చెందిన శీతల విశ్వకర్మ గెలుపు గగనాంతరం



- రెండు చేతులు, ఒక కాల లేకుండా జన్మించినా పట్టుదలతో ముందుకు
- కాలి వేళ్లతోనే రాయడం నేర్చుకుని అలవించిన శీతల
- పదో తరగతిలో 92 శాతం మార్కులు సాధించి స్కూల్ టాపర్
- జిల్లా స్థాయి టాప్ ర్యాంకుల్లోనూ చోటు
- భవిష్యత్తులో IAS అవ్వాలనే లక్ష్యం

> "నాలాంటి వాళ్లు బాధపడాల్సిన అవసరం లేదు. తలరాతను మనమే మార్చుకోవచ్చు.
> – శీతల విశ్వకర్మ

**తల్లి తండ్రుల తోడు..**

ఇతర పిల్లలతో సమానంగా పెంచాలని తల్లిదండ్రులు నిర్ణయించారు. స్కూల్‌కు వెళ్లాలని కోరికను నెరవేర్చారు.

**ప్రభుత్వ సహాయం**

శీతల పట్టుదలపై సూరజ్‌పూర్ జిల్లా కలెక్టర్ స్పందించి, అవసరమైన సహాయం అందేలా చర్యలు.

**ప్రతిభ అనేక రంగాల్లో**

చదువు, బొమ్మలు, వ్యాసరచన, వీల్‌చైర్‌లో డ్యాన్స్ వంటి రంగాల్లో చురుకుగా ఉండటం విశేషం.

# 17 ఏళ్లకే AI స్టార్టప్ నిర్మించిన యువతి..

## స్కూల్లో ChatGPT నిషేధిస్తే.. ఆంక్షలే ప్రేరణగా మారింది!




### Raaha అంటే ఏమిటి?

న్యూరోడైవర్జెంట్ ఉద్యోగార్థులకు ఉపయోగపడే ఉచిత AI ప్లాట్‌ఫామ్. ఉద్యోగ ప్రకటనలను విశ్లేషించి, ఆ ఉద్యోగం తమకు సరిపోతుందో లేదో అంచనా వేస్తుంది.

- రెండు నెలల్లో 1,000+ యూజర్లు
- 20,000+ ఉద్యోగ ప్రకటనలు
- ప్రారంభ దశలోనే మంచి స్పందన

**స్కూల్లో AIకి నో పర్మిషన్**

ChatGPT, Claude వంటి టూల్స్‌ను స్కూల్ Wi-Fi బ్లాక్ చేయడం వల్ల, స్వయంగా ఆలోచించే అలవాటు పెరిగింది.

**Legible అనే మరో టూల్**

IEPs, 504 ప్లాన్స్ వంటి క్లిష్టమైన ప్రత్యేక విద్యా పత్రాలను సులభమైన భాషలోకి మార్చే టూల్.

**భవిష్యత్ లక్ష్యం**

Raahaను మరింత అభివృద్ధి చేసి పూర్తి స్థాయి వ్యాపారంగా కొనసాగించాలని, AIని బాధ్యతాయుతంగా ఉపయోగించాలి భావిస్తోంది.

> "AI సహాయం చేయచ్చు.. ఆలోచన మాత్రం మనదే ఉండాలి. - నవ్య తతేజా (అమెరికా, 17 ఏళ్లు)